**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం**

**వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.**

**బులెటిన్ నెం. XXXIV/61/2023**

**రాష్ట్ర రైతాంగానికి**

**వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు**

**తేది: 02.08.2023 (బుధవారం) నుండి 06.08.2023 (ఆదివారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 27 నుండి 33 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 36 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక**

రాబోవు 24 గంటలలో రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల నుండి మురుగు నీటిని తీసివేయాలి.
- రైతులకు వీలైన ప్రాంతాలలో నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు అంతర కృషి చేయడం వలన కలుపు నివారించబడటమే కాకుండా వేరు వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడుతుంది.

**వరి**

- ఇదివరకే నార్లు పోసుకున్న రైతులు ఈ వర్షాలను సద్వినియోగం చేసుకొని నాట్లు పూర్తి చేసుకోవాలి.
- వరి నాట్లు వేసుకునే వారం రోజుల ముందు గుంట నారుమడికి 400 గ్రా. కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఇసుకలో కలిపి నారుమడిలో చల్లుకోవాలి.
- ఇప్పటి వరకు నార్లు మొదలు పెట్టని రైతులు దమ్ము చేసిన పొలాలలో స్వల్ప కాలిక వరి రకాలను ఎంపిక చేసుకొని నేరుగా విత్తనం వేదజల్లుకోవాలి.

**ప్రత్తి**

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పంటపొలాల నుండి మురుగు నీటిని తీసివేయాలి.
- ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గిన తరువాత ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 20కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా 20 రోజుల వయసున్న

పంటకు మొక్కల మొదళ్ళలో 7-10 సెం. మీ దూరంలో పాదులుతీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పవలెను.

- పంట త్వరగా కోలుకోవడానికి 10 గ్రా. పాలిఫీడ్ (19:19:19) లేదా మల్టీ-కే (13-0-45) లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.
- నేల ద్వారా వ్యాప్తి చెందే తెగుళ్ళను నివారించుటకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ లేదా 2 గ్రా. కార్బెండజిమ్ + మ్యాంకోజెబ్ శిలీంధ్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండు సార్లు మొక్కల మొదళ్ళ చుట్టూ తడపాలి.
- ప్రత్తిలో రసం పీల్చే పురుగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా కాండానికి మందు పూసే పద్ధతిలో మోనోక్రోటోఫాస్ + నీరు (1:4 నిష్పత్తి) మిశ్రమ ద్రావణాన్ని 30 మరియు 45 రోజుల పంట దశలో కాండం మీద పూయాలి.
- ప్రత్తిలో రసం పీల్చే పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు అంతర కృషి చేయడం వలన కలుపు నివారించబడటమే కాకుండా వేరు వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడుతుంది.
- గడ్డి జాతి మరియు వెడల్పాకు కలుపు మొక్కలను (2-3 ఆకుల దశ) నివారించడానికి 2.5 మి.లీ. క్విజలోఫాప్ ఇథైల్ + పైరిథాయోబ్యాక్ సోడియం కలుపు మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- మొక్కజొన్న పంట లేత దశలో తేమకు చాలా సున్నితం మరియు అధిక నీటినిలువను తట్టుకోలేదు కావున పొలం నుండి మురుగు నీటిని వీలైనంత త్వరగా తీసివేయాలి.
- అధిక వర్షాల వలన నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్ని ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుంది. కావున వర్షాలు నిలిచిన తర్వాత 10 గ్రా. 19-19-19 లేదా డిఏపి మందును లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలి.
- వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా మరియు 15 కిలోల పోటాష్ ను వేసుకోవాలి.
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు అంతర కృషి చేయడం వలన కలుపు నివారించబడటమే కాకుండా వేరు వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడుతుంది.
- రైతులు పంటను విత్తిన 15రోజుల వ్యవధిలో కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టాలి.

- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించినట్లయితే, నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.

**సోయాచిక్కుడు**

- ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల వలన అంతరకృషి చేయడం వీలుకాని చోట 40గ్రా. ఇమాజితాపిర్ + ఇమాజమాక్స్ లేదా 800 మి.లీ. ప్రోపాక్విజాఫాప్ + ఇమాజితాపిర్ లేదా 175 మి.లీ. క్విజాలోఫాప్ ఇథైల్ + ఇమాజితాపిర్ కలుపు మందును 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు పిచికారి చేసి (2-3 ఆకుల దశలో) గడ్డి మరియు వెడల్పాకు కలుపు జాతి మొక్కలను నివారించవలెను.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలో పెంకు పురుగు మరియు కాండం ఈగ ఆశించుటకు అనుకూలం. ముందు జాగ్రత్తగా పురుగులు ఆశించకుండా 0.4 మి.లీ. థయోమిథాక్సాం + లాంబ్డా సైలోత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరం పొలంలో వెద జల్లుకోవాలి.

**అపరాలు**

- రైతులు విత్తే సమయంలో రసాయన ఎరువులు వేయనట్లయితే ఎకరాకు 50 కిలోల DAP రసాయన ఎరువును పైపాటుగా మినుము, పెసర మరియు కంది మొదలైన అపరాల పంటలలో వేసుకోవాలి.

**కంది**

- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు అంతర కృషి చేయడం వలన కలుపు నివారించబడటమే కాకుండా వేరు వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడుతుంది.

**కూరగాయపంటలు**

- టమాట, వంగ, మిరప మరియు బంతి పంటల నారుమళ్ళలో నారు కుళ్ళు తెగులు గమనించినట్లయితే, నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు నేల పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు ఆశించకుండా ముందు జాగ్రత్తగా 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి ప్రధాన పొలంలో పిచికారి చేయాలి.

**పశుపోషణ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో చిటుకు మరియు PPR
    - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
    - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231